


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 22-10-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 38 పేజీలు : 08 వెల : 1 రూపాయి

### సమాజ భద్రత కోసం సిద్ధపడిన

# పోరాట యోధుడే పోలీస్

### పోలీస్ అంటే అధికారం మాత్రమే కాదు ఓ బాధ్యత

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





తాడేపల్లి: (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విజయవాడలో పర్యటించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొని.. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సిబ్బందికి నివాళులర్పించారు. అక్టోబర్ 21 పోలీస్ అమరుల సంస్మరణ దినంను గడిచిన 64 ఏళ్లుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు సీఎం జగన్. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ త్యాగాలను స్మరించుకుంటున్నామని.. దేశ ప్రజలంతా పోలీసులను మనసులో సెల్యూట్ చేసే రోజన్నారు. అమరులైన పోలీసులందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని.. విధి

తరువాయి 2లో..

# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

### - విశాఖలో పోలీస్ అమరులకు నివాళులర్పించిన మంత్రి విడుదల రజిని



విశాఖపట్నం సిటీ(విజయభాను న్యూస్): నగర పోలీస్ కమీషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్, (ఐ.పీ.ఎస్) ఆధ్వర్యంలో ఆర్.కె బీచ్ రోడ్ నందు గల పోలీసు అమరవీరులు స్మృతి స్థూపం వద్ద పోలీసు అమర వీరులకు ఘన నివాళి అర్పించిన ముఖ్య అతిథి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా మంత్రి విడదల రజిని. 21 అక్టోబరు 2023 పోలీసు అమర వీరుల స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు బీచ్ రోడ్ నందు గల అమర పోలీసు వీరుల స్మృతి స్థూపం వద్ద అమరులైన పోలీసులకు నివాళి అర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథి గారు హాజరై , గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాల గురించి సీ.పీ డాక్టర్ ఏ రవి శంకర్ మాట్లాడుతూ అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్ధంగా తిప్పిగొట్టిన రోజు ఇది. వాళ్ళు అందరూ కూడా ఎక్కువ సంఖ్యలో ఉండటం వళ్ళ మన వారైనా సి.ఆర్.పిఎఫ్ కి చెందిన 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మన దగ్గర కూడా గత 30 సంవత్సరాల నుంచి చుస్తే చాలా మంది ఐ పి ఎస్ ఆఫీసర్స్ వ్యాస్, పరదేశి నాయుడు, గుంటూరు జిల్లాకి చెందిన సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు ఇదేవిధంగా కానిస్టేబుల్ నుంచి సీనియర్ అధికారుల వరకూ చాలా మంది ప్రాణాలు కోల్పోయారు.విధి నిర్వహణలో

తరువాయి 2లో..

### ఆర్నెళ్లలో అర్హులందరికీ పథకాలు అందేలా..

### 2.7 లక్షల పంచాయతీల్లో మెగా డ్రైవ్



దిల్లీ: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ఓ విస్తృత కార్యక్రమానికి నరేంద్ర మోదీ సర్కారు శ్రీకారం చుట్టనుంది. 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేరిట దేశంలోని 2.7 లక్షల పంచాయతీల్లో మెగా డ్రైవ్ చేపట్టనుంది. ఇందులో భాగంగా ఆయా పథకాల అర్హులను గుర్తించి, వారికి ప్రయోజనాలు చేకూరేలా చర్యలు తీసుకోనున్నారు. ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో




### 'గగన్‌యాన్' టీవీ-డీ1 ప్రయోగం

# విజయవంతం



శ్రీహరికోట: రోదసిలోకి సొంతంగా వ్యోమగాములను పంపేందుకు భారత్ ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న గగన్‌యాన్ సాకారం దిశగా తొలి అడుగు పడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా తలపెట్టిన కీలక 'టెస్ట్ వెహికిల్ అబార్ట్ మిషన్ (టీవీ-డీ1)' వాహకనౌక పరీక్షను ఇస్రో శనివారం విజయవంతంగా పరీక్షించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ఉదయం 10 గంటలకు సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్.. సురక్షితంగా పారాచూట్ల సాయంతో సముద్ర ఉపరితలంపై దిగింది. రాకెట్ నింగిలోకి బయల్దేరాక ఇస్రో శాస్త్రవేత్తలు 'అబార్ట్' సంకేతాన్ని పంపారు. దీంతో రాకెట్ పైభాగంలో క్రూ ఎస్కేప్ వ్యవస్థకు సంబంధించిన ఘన ఇంధన మోటార్లు ప్రజ్వరిల్లాయి. దాదాపు 12 కిలోమీటర్ల ఎత్తులో.. క్రూ ఎస్కేప్ వ్యవస్థను రాకెట్ నుంచి వేరు చేశాయి. 17 కిలోమీటర్ల ఎత్తులో క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ పరస్పరం విడిపోయాయి. ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్లు విచ్చుకున్నాయి. సెకనుకు

తరువాయి 2లో..

## ప్రజల కోసమే చంద్రబాబు పోరాటం...

### తెదేపా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడిన ప్రజా నాయకుడు తెదేపా అధినేత చంద్రబాబు అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో లోకేశ్ ప్రసంగం గద్గద స్వరంతో సాగింది. ప్రజల కోసం

తరువాయి 2లో..



పోలీస్ అమరవీరుల స్మృతి దినం-2023 సందర్భంగా పోలీస్ అమర వీరులకు నివాళులర్పిస్తున్న ఏలూరు డీటీసీ (డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్. పోలీస్) డీ.ఎస్.పి కింజరాపు ప్రభాకర్

# ఏపీ హైకోర్టు నూతన న్యాయమూర్తుల ప్రమాణం



అమరావతి : ఏపీ హైకోర్టు నూతన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగింది. నూతన న్యాయమూర్తులతో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఏపీ హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హెూం మంత్రి తానేటి వనిత, మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా హరినాథ్ నూనెపల్లి, కనపర్తి కిరణ్మయి, జగడం సుమతి, న్యాపతి విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ఇటీవల ఈ నలుగురు అడ్వొకేట్‌లను ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమించాలని సుప్రీంకోర్టు సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

# 5వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన-2

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** :మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 5వ జోన్ జ్ఞానాపురం పరిధిలో ఖాళీగా ఉన్న దుకాణాలకు, కళ్యాణమండపం, రోడ్ సైడ్ మార్కెట్లకు తేదీ 8-11-2023 ఉదయం 11.00 గంటలకు జ్ఞానాపురం 5వ జోనల్ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వార్డ్ నెంబర్ 60 గుల్లల పాలెం వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్ 8, 15, 16, 26, 27, 28, 35, 41, 46, 48, 52, 55, 56, 57, 58, సుబ్బలక్ష్మి నగర్ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్ 3, 4, 5, 7, 8, 9, 10, 13, 14, వార్డు నెంబర్ 41 లో నరోనా రోడ్డు వాణిజ్య సముదాయం దుకాణం నెంబరు 2, సంజీవయ్య కాలనీ వాణిజ్య సముదాయం నెంబర్ 1, 2 ములగాడ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్ 2, 4, 5 అశోక్ నగర్ వాణిజ్యసముదాయం దుకాణం నెంబర్ 1, 2, 3 లకు అలాగే 51 వ వార్డు పరిధిలో మాధవస్వామి కళ్యాణమండపం (3 సంవత్సరాలకు గుత్తకు ఇచ్చేందుకు) గుల్లల పాలెం, పల్లి వీధి, జనతా కాలనీ (బుధవారం మార్కెట్), కంచరపాలెం, తాడిచెట్లపాలెం, అక్కయ్యపాలెం ప్రాంతాల్లో రోడ్ సైడ్ మార్కెట్లు ( ఏడాది పాటు గుత్తకు ఇచ్చేందుకు) బహిరంగ వేలంపాట నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ తెలిపారు ఈ వేలం పాటలలో పాల్గొనేవారు పూర్తి వివరాలకు జ్ఞానాపురం 5వ జోన్ కార్యాలయం పని దినాలలో పర్యవేక్షిని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## శాకాంబరీ భక్త జన ' కీర్తి ' మంజరీ

### - నేడు శ్రీదుర్గా గాయత్రి సహిత కనక మాహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భారీ అన్న సమారాధన



మాధవధార (విజయభాను న్యూస్): మాధవ ధార సీతన్న గార్డెన్స్ లో కొలువైవున్న శ్రీ దుర్గా గాయత్రి సహిత కనక మాహా లక్ష్మి అమ్మవారు, శనివారం శాకాంబరీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు, స్వర్గీయ అంజన్న నిర్మించిన ఈ దేవాలయం, తనయుడు కీర్తి ధర్మ కర్త గా ఆలయ నిర్వహణా బాధ్యత చేపట్టి ఆలయ ప్రతిష్ఠను మరింత పెంచారు, శరన్నవరాత్రి ఉత్సవాల్లో శక్తి పీఠాన్ని తలపించే రీతిలో నిర్వహిస్తూ మాధవ ధార గ్రామ ఖ్యాతి నీ శిఖరానికి చేర్చారు, ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారి అలంకరణ చూడ్డానికి, వందలాది మంది భక్తులు తరలివస్తున్నారు, ఆదివారం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధనకు ఏర్పాట్లు చేస్తున్నారు కీర్తిగారు, ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని ప్రసాదం సేవించి తరించాలని ఆలయ ధర్మకర్త సనపల కీర్తి కోరారు.

## బొంకులదిబ్బ యూత్ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



పరవాడ : పరవాడలో బొంకులుదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవాలు సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమరాధన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు,మాజీ ఆర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు,పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు,పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు,వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, పైల వెంకటరావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, బొంకులదిబ్బ యూత్ సభ్యులు ,ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్సీ సెల్ సదస్సు విజయవంతం

### అందర్నీ సన్మానించిన అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత



విజయనగరం జిల్లా : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రాంతీయ సదస్సును విజయనగరంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్ ఆధ్వర్యంలో.. శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక శాఖ మాత్యులు మేరుగు నాగార్జున ,శాసనసభ డిప్యూటీ స్పీకర్ కొలగంట్ల వీరభద్ర స్వామి ,రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు , కైలే అనిల్ కుమార్ మొండితోక అరుణ్ కుమార్ ,ఎస్సీ సామాజిక వర్గ శాసనసభ్యులు కంబాల జోగులు,అలగంజి జోగారావు, జోనల్ ఇంచార్జ్ అల్లంపల్లి.రాజబాబు, లి"నర్సీపట్నం నియోజకవర్గం అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు,ఏ యల్ పురం సర్పంచ్ లోచల సుజాత తో పాటు ఆయా జిల్లాల ఎస్సీ సెల్ అధ్యక్షులు హాజరయ్యారులి" సామాజిక న్యాయ బస్సు యాత్రకు ఎలా సంసిద్ధులు కావాలో మరియు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఎందుకు చేసుకోవలనే అవసరతను గురించి వివరించారు.

అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత మర్యాద పూర్వకంగా దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపకలను అందించారు.

## ప్రజల కోసమే చంద్రబాబు పోరాటం...

పోరాడిన నాయకుడు చంద్రబాబు అంటూ సమావేశ వేదికపైనే కన్నీరు పెట్టుకున్నారు. తెలుగుదేశం-జనసేన పోరాడకుంటే రాష్ట్రాన్ని జగన్ ముక్కలు చేసి అమ్మేసేవాడని మండిపడ్డారు. తెలుగుదేశం-జనసేన కలిస్తే 160 స్థానాలు ఖాయమని స్పష్టం చేశారు. ఏ తప్పు చేయకున్నా చంద్రబాబును జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బే సంపాదించాలని చంద్రబాబు భావిస్తే రాజకీయాలు అవసరం లేదన్నారు.

"2019లో ఒక్క ఛాన్స్ అంటే జగన్‌ను గెలిపించారు. నియంత మాదిరిగా జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల్లోకి తోసేశారు. సైకో జగన్ మొదటి నిర్ణయం.. ప్రజల కోసం కట్టిన ప్రజావేదిక కూల్చడం. దళితులు, బీసీలు, మైనారిటీలు, అనేకమంది తెదేపా నాయకులపై వేల కేసులు పెట్టించారు. రాష్ట్రానికి చంద్రబాబు అనేక పరిశ్రమలు తీసుకొచ్చారు. వేలమంది నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించారు. పరిశ్రమలు తీసుకొచ్చి, ఉద్యోగాలు కల్పించినందుకు చంద్రబాబును జైలుకు పంపించారా? అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినందుకు చంద్రబాబును బంధించారా జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయడం ఆయన చేసిన నేరమా సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశారని ప్రశ్నించడం చంద్రబాబు తప్పా ఇతర రాష్ట్రాల రాజధానులకు దీటుగా మన రాజధాని ఉండాలని అహర్నిశలు కష్టపడినందుకు చంద్రబాబును బంధించారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరడం తప్పా? ఇసుక దోపిడీ, కల్తీ మద్యంపై మాట్లాడడం.. కరెంటు, ఆర్టీసీ ఛార్జీలు, పన్నులు తగ్గించాలని అడగడమే ఆయన చేసిన నేరమా? కుటుంబం గురించి ఒక్క క్షణం కూడా పట్టించుకోకుండా అహర్నిశలు ప్రజల గురించే చంద్రబాబు ఆలోచించారు. పేదవాళ్లు శాశ్వతంగా పేదరికం నుంచి బయటకు రావాలని కష్టపడ్డారు.

### మా అమ్మను బెదిరిస్తున్నారు

ఏనాడైనా మా అమ్మ బయటకొచ్చారా? చివరకు మా తల్లిపైనా కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. ఏనాడు ప్రభుత్వ కార్యక్రమాలకు మా అమ్మ రాలేదు. అసెంబ్లీ సాక్షిగా ఈ సైకో జగన్, ఆయన సైన్యం ఆమెను అవమానించారు. సేవా కార్యక్రమాలు తప్ప రాజకీయాలు నా తల్లికి తెలియదు. గవర్నర్‌ను కలిసేందుకు కూడా వెళ్లలేదు. చంద్రబాబుకు పంపించే భోజనంలో విషం కలుపుతారని మాపై ఆరోపణలు చేస్తున్నారు. భోజనాల్లో విషం కలపడం, కోడికత్తి డ్రామాలు మా డీఎన్ఏలోనే లేవు. చంద్రబాబు ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## 'గగన్‌యాన్' టీవీ-డీ1 ప్రయోగం విజయవంతం

8.5 మీటర్ల వేగంతో క్రూ మాడ్యూల్.. సురక్షితంగా బంగాళాఖాతంలో దిగింది.

### తొలుత స్వల్ప అంతరాయం..

తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8 గంటలకు చేపట్టేందుకు ఇస్రో ప్రయత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేశారు. అనంతరం ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు రెండోసారి ప్రయత్నించగా.. ఈ సన్నాహక పరీక్షను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది.

### ప్రయోగం విజయవంతమైంది: సోమనాథ్

టీవీ-డీ1 పరీక్షను విజయవంతంగా నిర్వహించడంతో ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. "టీవీ-డీ1 మిషన్‌ను విజయవంతంగా పరీక్షించాం. వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను దీని ద్వారా విశ్లేషించగలిగాం. తొలుత సాంకేతిక లోపం రాగానే వెంటనే గుర్తించాం. దాని సరిచేసి మళ్లీ ప్రయోగించాం. క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలో దిగింది" అని సోమనాథ్ వెల్లడించారు.

### ఏమిటీ పరీక్ష?

గగన్‌యాన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములను నేల నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి పంపాలన్నది ఇస్రో లక్ష్యం. మూడు రోజుల తర్వాత వారిని భూమికి రప్పిస్తుంది. 2025లో ఈ యాత్ర జరిగే అవకాశం ఉంది. ఆ దిశగా కొన్ని కీలక పరిజ్ఞానాలపై కొన్నేళ్లుగా ఇస్రో కసరత్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని గగనతలంలో పరీక్షించనుంది. మొదటగా టీవీ-డీ1 పరీక్షను నిర్వహించింది. ఇందులో క్రూ ఎస్కేప్ సిస్టమ్ సమర్థత, క్రూ మాడ్యూల్ పనితీరు, వ్యోమనౌకను క్షేమంగా కిందకి తెచ్చే డిసలరేషన్ వ్యవస్థ పటిష్ఠతను ఈ సన్నాహక పరీక్షలో పరిశీలించారు. అలాగే సాగర జలాల్లో పడే క్రూ మాడ్యూల్‌ను సేకరించి, తీరానికి చేర్చే కసరత్తునూ ఇస్రో పరీక్షిస్తుంది.

### క్రూ ఎస్కేప్ వ్యవస్థ ఎందుకు?

మానవసహిత వ్యోమనౌకతో నింగిలోకి బయలుదేరిన వెంటనే రాకెట్‌లో ఏదైనా లోపం ఉత్పన్నమైనప్పుడు వ్యోమగాముల ప్రాణాలు ప్రమాదంలో పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో.. వారు కూర్చొనే క్రూ మాడ్యూల్‌ను రాకెట్ నుంచి వేరు చేసి, సురక్షితంగా కిందకి తీసుకురావాలి. దీన్ని క్రూ ఎస్కేప్ సిస్టమ్ (సీఈఎస్) అంటారు. ఇది ఒకరకంగా 'ఎమర్జెన్సీ ఎగ్జిట్' అన్నమాట! ఆ వ్యవస్థ సమర్థతను ఇప్పుడు పరీక్షించారు. క్రూ ఎస్కేప్ వ్యవస్థ చాలా చురుగ్గా, మెరుపు వేగంతో పనిచేయాలి. ఈ దిశగా క్రూ ఎస్కేప్ వ్యవస్థ కోసం 'క్విక్ రియాక్టింగ్ సాలిడ్ మోటార్ల'ను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇవి చాలా వేగంగా ప్రజ్వరిల్లి, అధిక థ్రస్టును ఉత్పత్తి చేస్తాయి. మొత్తం ఐదు రకాల రాకెట్ మోటార్లు ఇందులో ఉంటాయి.

## పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి



అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుంటూ,అక్టోబర్ 21 వ తేదీని అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నాం, అమరవీరులను తిరిగి తీసుకురాలేము కానీ వారు చేసిన సేవల్ని ఎల్లవేళలా స్మరించుకుంటాము, అమర వీరుల స్మృతి వారోత్సవాలను పురస్కరించుకొని నగరంలో ఓపెన్ హౌస్ లో భాగముగా ఆయుధాలను పోలీస్ స్టేషన్ల వద్దా , ఆర్మడ్ రిజర్వ్ అవరణలో ప్రదర్శిస్తామని, పోలీసు సిబ్బందికి వారి కుటుబసభ్యులకు మెడికల్ క్యాంపు లు, బ్లడ్ బ్యాంకు లను నిర్వహిస్తామని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు నేను హాజరయినందుకు గాను నాకు లబించిన గౌరవముగా భావిస్తున్నానని , ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తమ యొక్క విధులలో పరిపూర్ణతను సాధిస్తూ తమను తాము దేశములోనే అత్యుత్తమ శాఖగా గుర్తింపు పొందుతూ ఎప్పటికప్పుడు నేర నియంత్రణలో, నేర పరిశోధన, నేర గుర్తింపులో నూతన రీతులు అవలంభిస్తూ ప్రజాసేవలో ముందడుగు వేస్తూ నూతనపద్ధతులలో తమ వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొంటూ, ప్రశంశలుకు పొంగిపోకుండా, విమర్శలకు వెరవకుండా ఎటువంటి సవాళ్లకైనా సిద్ధంగా ఉంటూ దేశంలోని అత్యుత్తమ పోలీస్ దళముగా ఉన్న పేరును నిలుపు కొన్నందుకు మీ అందరికి నా అభినందనలు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటి సారిగా మహిళల రక్షణకు మిక్కిలి ప్రాధాన్యత కల్పిస్తూ,వారి భద్రత నిమిత్తం దిశ యాప్ ను ప్రవేశపెట్టడం జరిగినది. పోలీసు వారి శ్రమ, ఒత్తిడి నుండి ఉపశమనం పొంది, మరింత సమర్ధ వంతముగా విధులు నిర్వహించేలా వారికి క్రమం తప్పకుండా వీక్లీ ఆఫ్ ను ఇవ్వటం జరుగుతుందనీ.ప్రతీ సంవత్సరం పోలీసు వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పోలిసు సిబ్బందికి వారి కుటుంబాలకు మెడికల్ క్యాంపులు, రక్త దాన శిబిరాలు, జనరల్ హెల్త్ చెక్ అప్ లు నిర్వహించడం జరుగుతుందనీ, విధులలో వారి సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించే దిశగా ప్రతీ నెలా ఉన్నతాధికారులతో పోలీస్ దర్బార్ నిర్వహించడం జరుగుతుందనీ తెలిపుతూ..మరోమారు దేశవ్యాప్తముగా పోలీసు వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ , పోలీసు శాఖలో అసువులు బాసిన అమరవీరులకు నా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.అనంతరం " సాహీద్ పుస్తక్ టోలి" బృందం వారు మార్చ్ ఫాస్ట్ లో వచ్చి గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా వివిధ రక్షక దళాలు మరియు పోలీస్ విభాగాలలో అమరులైన వీరుల వివరాలను కార్యక్రమ ముఖ్య అతిధి మంత్రి కి అందించగా, తదుపరి వారు సీ.పీ కి అందించారు. తదనంతరం డీసీపీ-02(ఎల్ & ఓ) కే. ఆనంద రెడ్డి అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. అమరవీరుల స్తూపం వద్ద వారి త్యాగాలను గుర్తిస్తూ అమరవీరులకు పుష్పగుచ్చాలతో ఘననివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున రావు (ఐఏఎస్), విశాఖ జి.వి.ఎం.సి కమీషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, (ఐఏఎస్) ఎం.పి, ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సి లూ, నేవీ అధికారులు, నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు ఈ స్మృతి పరేడ్ లో పాల్గొని అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

### సమాజ భద్రత కోసం సిద్ధపడిన

## పోరాట యోధుడే పోలీస్

నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్ సోదరులకు ప్రభుత్వం అన్నివిధాలుగా తోడుగా ఉంటుందన్నారు. పోలీస్ సమాజం కోసం తన ప్రాణాన్ని బలిపెట్టడానికి సిద్ధపడిన యోధుడని ప్రశంసించారు. ఖాకీ డ్రెస్ అంటే త్యాగనీరతి.. పోలీస్ ఉద్యోగం అనేది ఓ సవాల్, బాధ్యత అన్నారు. అలాంటి పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఏపీలో పోలీస్ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. వైద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ.. ఆరోగ్య భద్రత కల్పిస్తోందన్నారు. ఏపీతో పాటు హైదరాబాద్‌లో గుర్తించిన 283 ఆస్పత్రుల ద్వారా చికిత్స అందిస్తోందన్నారు. విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. శాంతి భద్రతలను పరిరక్షించాలని.. సాంకేతికతకు తగ్గట్లు అప్‌డేట్ కావాలన్నారు. అసాంఘీక శక్తులు చట్టాల్ని చేతుల్లోకి తీసుకోవాలనుకుంటాయని.. అలాంటి వాటిని ఎప్పటికప్పుడు అణచి వేయాలన్నారు. అలాంటి దుర్మార్గుల విషయంలో ఎలాంటి మొహమాటం లేకుండా చట్టాన్ని అమలు చేయాలని.. దుష్టశక్తులకు గుణపాఠం చెప్పకుంటే సమాజంలో రక్షణ ఉండదన్నారు. పోలీస్ అంటే అధికారం మాత్రమే కాదు ఓ బాధ్యతని..ఈ ఉద్యోగం ఓ సవాల్ అన్నారు. ముఖ్యంగా నేరం వేగంగా తన రూపాన్ని మార్చుకుంటున్న తరుణంలో సైబర్ సెక్యూరిటీ ప్రధానాంశమన్నారు. డేటాథెఫ్ట్, సైబర్ హెరాస్ మెంట్ వరకూ అన్ని అంశాల్లో దర్యాప్తు చేసి శిక్షవేయాలన్నారు. దీనికి మన పోలీసులు ఎంతో అప్డేట్ కావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సైబర్ ప్రపంచంలో నేరగాళ్లు చీకటి ప్రపంచంలో ఉండి సవాళ్లు విసురుతున్నారన్నారు.. వారిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. నేర నిరోధం, నేర దర్యప్తులో ఏపీ పోలీసులు అత్యాధునిక సైబర్ టెక్నాలజీని ఉపయోగిస్తూ దేశంలోనే ముందున్నారని తెలిపారు. రాష్ట్రంలో 16 వేల మంది మహిళా పోలీసులను గ్రామ స్థాయిలో సచివాలయాల్లో నియమించామన్నారు. దిశాయాప్, పోలీస్ స్టేషన్‌లు, పీపీలను నియమించామని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే అన్నమయ్య జిల్లా అంగళ్లులో ప్రతిపక్ష పార్టీ పోలీసులపై దాడులు చేయించిందన్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో ఘటనలో 40 మంది పోలీస్ సిబ్బందికి గాయాలు అయ్యాయన్నారు. ఓ పోలీస్ కన్ను కోల్పోయారని.. న్యాయమూర్తలుపైనా ట్రోలింగ్ చేస్తున్నార్నారు. అలాంటి దుష్టశక్తుల విషయంలో కఠినంగా ఉండాలి అని పోలీసులకు సూచించారు ముఖ్యమంత్రి. అనంతరం పోలీసులకు పతకాలను అందజేశారు.

## 2.7 లక్షల పంచాయతీల్లో మెగా డ్రైవ్

అందేలా చూడాలని ప్రధాని మోదీ ఆరు నెలల లక్ష్యాన్ని నిర్దేశించారని అధికారిక వర్గాలు తెలిపాయి. దీపావళి తర్వాత ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించాయి. 'ఇటీవల ఉన్నతాధికారులతో సమావేశమైన ప్రధాని మోదీ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వచ్చే 6 నెలల్లో పథకాలన్నీ పూర్తిస్థాయిలో చేరుకోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. కేబినెట్ సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించారు. మరింత కష్టపడి పనిచేయాలని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందని లబ్ధిదారులకు వేగంగా చేరేలా చూడాలని మంత్రులకు సూచించారు' అని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రత్యేకంగా రూపొందించిన రథాల్లో ఈ 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' కొనసాగుతుందని తెలిపాయి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన తదితర పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోనున్నారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతోన్న వేళ భాజపా ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది.

# ప్రజాభివృద్ధి కోసం చంద్రబాబు త్యాగాలు మరువలేనివి

- దేశంలోనే పరిపాలన దక్షతగల సీనియర్ నాయకుడు చంద్రబాబు
- నారా కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపిన ఉత్తర టీడీపీ నాయకులు






రాజమండ్రి (విజయభాను న్యూస్): ఉమ్మడి తెలుగు రాష్ట్రల అభివృద్ధితో పాటు ప్రజాభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎన్నో త్యాగాలు చేశారని విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టు కు నిరసనగా రాజమండ్రిలో నారా భువనేశ్వరి ని మరియు నందమూరి రామకృష్ణ ని కలిసి సంఘీభావం తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 40 సంవత్సరాలకు పైబడి రాజకీయ అనుభవం కలిగి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకుడిగా పేరుగాంచిన నారా చంద్రబాబు నాయుడును అవినీతి కేసులో అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోనే పరిపాలన దక్షత కలిగిన నాయకుడిగా చంద్రబాబు పేరుగాంచారని వారు పేర్కొన్నారు. అధికార బలంతో పాలక పక్షం నాయకులు ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని నిర్బంధాలు చేసిన టిడిపి శ్రేణులకు ఎంతగా కక్ష సాధింపులు చేస్తున్నారో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత సెక్రటరీ కార్తీక్ కుట్ట, విశాఖ పార్లమెంటరీ అధికారి ప్రతినిధి సనపల వరప్రసాద్, 49వ వార్డు ప్రధాన కార్యదర్శి సంగు వాసు, రాష్ట్ర బీసీ సాధికారత నెంబర్ నాగల అప్పలరాజు, ఆర్ టి ఎస్ సాయి దినేష్, 54వ వార్డ్ ప్రధాన కార్యదర్శి ఉప్పాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ నూకాంభిక ఆటో యూనియన్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక పాత బస్ స్టాండ్ వద్ద దుర్గానవరాత్రులు సందర్భంగా శనివారం శ్రీ నూకాంభిక ఆటో యూనియన్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దీనిని భీమిలీ నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్ ప్రారంభించారు. ఈ అన్నదానంలో సుమారు నాలుగు వేల మంది అమ్మవారి భక్తులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో. ప్రెసిడెంట్ క ్రి నారాయణరావు (బుజ్జి ) కార్యదర్శి గుడ్డాలవెంకట రావు, యూనియన్ గౌరవ అధ్యక్షులు పి శ్రీనివాస రావు, సీనియర్ సభ్యులు వియ్యపు అప్పలనారాయణ ఈశ్వరరావు, జి వెంకటరావు సూరిబాబు అప్పారావు , వి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ పార్క్ ఆధునీకరణ పనులు వేగవంతం చేయండి

– జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ

విశాఖపట్నం ,అక్టోబర్ 21 : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోనున్న శివాజీ పార్కు ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పర్యవేక్షన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, 3వ జోనల్ కమిషనర్ విజయలక్ష్మితో కలిసి శివాజీ పార్క్ ను సందర్శించి ఆధునీకరణ పనులను పరిశీలించారు. కమిషనర్ ముందుగా శివాజీ పార్క్ ప్రవేశ ద్వారం ప్లాజా, ఫ్లోరింగ్, పార్కు లోపల సెంట్రల్ రౌండ్ ప్లాజా, ఫౌంటైన్లు, చత్రపతి శివాజీ స్టాట్యూ కలిగిన ఫౌంటైన్, ఓపెన్ ఆంపీ థియేటర్, కొత్త టాయిలెట్ల నిర్మాణం,ఆధునీకరణ పనులను, చిల్డ్రన్ ప్లే ఏరియా, జిమ్ ఏరియా, వాకింగ్ ట్రాక్ ఏరియా లలో జరుగుచున్న మరామత్తు పనులను పరిశీలించారు. అనంతరం పార్కు లోపల అంతా సందర్శించి ప్లే ఏరియాలో





ఉన్న అన్ని ఆట పరికరాలకు, యోగా ఆవరణకు, క్యాంటీన్ ఆవరణలో ఉన్న రూములకు, వాటర్ ట్యాంక్ నకు మరామత్తులు చేసి పెయింటింగ్ లు వేయాలని, పార్క్ లోపల అందమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని పర్యవేక్షన ఇంజనీర్ ను కమిషనర్ ఆదేశించారు. జివిఎంసి పరిధిలో 16 ఎకరాలతో కూడిన శివాజీ పార్క్ అతి పెద్దదని, నిత్యం విశాఖ సందర్శనకు విచ్చేస్తున్న విహారయాత్రికులకు, నగర ప్రజలకు ఆహ్లాదంగా, ఆకర్షితంగా, రంగురంగుల పెయింటింగ్ లతో, చక్కని గ్రాస్ తో, ఆధునిక విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్ది, నవంబర్ 15వ తేదీ నాటికి అన్ని పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

జిల్లా రెవెన్యూ అదికారి కె. మోహన్ కుమార్

విశాఖపట్నం అక్టోబర్ 21:- రైతు భరోసా కేంద్రాల్లో దాన్యం కొలుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమర్ తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి వి ఎ ప్రసాద్ రాజు తో కలసి డి ఆర్ ఓ., కె. మోహన్ కుమార్ జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ .ఓ ., కే మోహన్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం అమ్మకాలలో ఏ విధమైన తేడా రాకుండా రైతులకు ఉత్పత్తులు,అమ్మకాలుపై అవగాహన పెంచడం జరుగుతోందన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేలా రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నా యని తెలిపారు. ఏపీ ఎం ఐ పీ ద్వారా డ్రిప్ పైప్ లైన్ ఏర్పాటు చేయుటకు రైతులను ఎంపిక చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టం కలగకుండా, అదేవిధంగా పూత దశలో పంట దెబ్బ తినకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు




సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె అప్పలస్వామి, జిల్లా ఉద్యానవన శాఖ జాయింట్ డైరెక్టర్ కే మన్మధరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ , ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపి బి పాండురంగ, డి.యం మార్క్ ఫెడ్ కే రమేష్, ఏపీ సీడ్స్ కే నాగ సాయిబాబు, ఏడి మార్కెటింగ్ ఎస్ కే యాసిన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య సేవల విస్తరణ

-కార్పొరేట్‌కు దీటుగా రూ.21.92 కోట్లతో విశాఖపట్టణం కేజీహెచ్‌లో పలు అభివృద్ధి పనులు

-జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని

-విమ్స్ అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించాం.. మరిన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటన

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** పేద ప్రజల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని, వైద్య సేవలను విస్తరించామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. దానిలో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకంలో వెయ్యి వరకు ఉన్న సేవలను మూడు వేల వరకు పెంచామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేదల ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలందించేందుకు గాను విశాఖపట్టణం కేజీహెచ్‌లోని సుమారు రూ.21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆమె శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కార్డియాలజీ విభాగంలో రూ.24 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన ఐసీసీయు, ఎంసీయూ యూనిట్లను ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి ఎం.ఆర్.ఐ., సిటీ స్కానింగ్ సెంటర్ వరకు కాలినడక చేరుకున్న మంత్రి రూ.11.25 కోట్లతో ఏర్పాటు చేసిన ఎం.ఆర్.ఐ., రూ.3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు.



అనంతరం రూ.2.38 కోట్లతో సమకూర్చిన ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు.




అక్కడ నుంచి స్కిల్ ల్యాబ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను మంత్రి పరిశీలించారు. రూ.1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. ఎం.ఆర్.ఐ., సిటీ స్కానింగ్ కేంద్రంలో మరొక రూ.7 లక్షలతో వివిధ పనులు చేపట్టారు. అలాగే రూ.2.65 కోట్లతో సమకూర్చిన సర్జికల్, వైద్య పరికరాలను మంత్రి చేతుల మీదుగా అందుబాటులోకి తీసుకొచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పైలాన్ ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అధికా




రులు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద బృందం చిత్రం దిగారు.

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోందని దానిలో భాగంగా ఎన్నో సంస్కరణలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నాలుగేళ్లలో రూ.16 వేల కోట్లకు పైగా వైద్య రంగానికి కేటాయించామని గుర్తు చేశారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని అందులో ఐదింటిని ఇటీవలే అందుబాటులోకి తీసుకొచ్చామని, మిగిలిన వాటిని దశల వారీగా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకంలో 1,059ఉన్న సేవలను 3,257కి పెంచామని గుర్తు చేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామని, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వైద్య పరమైన వివరాలను సేకరించటంతో పాటు క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా 37 వేల వరకు ఓపీలు నమోదయ్యాయని, 71 వేల వరకు ఆరోగ్య శ్రీ రిఫరల్ కేసులు గుర్తించి చర్యలు తీసుకున్నామని వివరించారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, డీఈ మన్మథరావు, డీసీహెచ్ఎస్ రమేశ్ కిశోర్, డీఎం హెచ్ జగదీశ్వరరావు, వైద్యాధికారులు, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



దుర్గా దేవి నవరాత్రిలి ఉత్సవాలలో 29వ వార్డు లో లిశ్రీలి కృష్ణ చైతన్య మఠం జిల్లా పరిషత్ ఆటో స్టాండ్ మరియు శ్రీ రావి దుర్గలి గణపతి ప్రసన్న ఆంజనేయ కలెక్టర్ ఆఫీస్ ఆటో స్టాండ్ వారు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి పూజ మహొూత్సవ మండపాలను సందర్శించిన తదనంతరము మహా అన్నదాన కార్యక్రమము విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ దంపతులులిచేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరంచారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



41వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ కోడిగుడ్ల పూర్ణిమ మరియు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జె సి ఎస్ అర్బన్ క్లస్టర్ ఇంఛార్జి కోడిగుడ్ల శ్రీధర్ నూతన గృహ ప్రవేశానికి పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి విచ్చేసి ఆశీస్సులు తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## సులభం కాదా?

స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచి అమృత ఉత్సవాలు జరుపుకున్నప్పటికీ గ్రామీణ భారతంలో ఫ్యూడల్ పోకడలు ఇంకా పోలేదు. దీనివల్ల భూమి, వేతనాలు, ఆత్మగౌరవం లాంటి పదాలు అంటరానివిగా మారిపోయాయి. 143 కోట్ల జనాభాలో 80 కోట్ల మంది ప్రజానీకానికి కనీసం సెంటు భూమి గాని, భూమిపై హక్కులు గాని లేవు. ప్రస్తుతం గ్రామీణ భూస్వామ్య రాజ్యాలే యధేచ్ఛగా వర్ధిల్లుతున్నాయి. వ్యవసాయ రంగ అభివృద్ధి పునాదులే ఇతర రంగాల అభివృద్ధికి మూలమని ప్రముఖ ఆర్థికవేత్త గున్నార్ మిర్డాల్ చెప్పారు. వ్యవసాయ ఉత్పాదకత పెరగాలంటే దున్నేవానికే భూమి ఉండాలని నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ లాంటి ఆర్థికవేత్తలు సైతం అభిప్రాయపడ్డారు. 1952లో ప్రారంభించిన కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ పథకంతో వ్యవసాయ రంగంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టి 1965 నాటికి దానిని హరిత విప్లవంగా మార్చారు. ఉత్పాదకతను పెంచడానికి, సామాజికన్యాయ సాధనకు హరిత విప్లవం ఒక్కటే సరిపోదని వ్యవస్థాగత మార్పులు ఆవశ్యమని, భూ సంస్కరణలను ప్రారంభించి రెండు దశలలో అమలుపరిచారు. వెస్ట్ బెంగాల్‌లో తెబాగ, కేరళలో పున్నప్ర, వాయిలారా, మహారాష్ట్రలో వర్లీ ఆదివాసీ పోరాటాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో వచ్చిన రైతాంగ పోరాటాల స్ఫూర్తితోనే ఈ దేశంలో భూ సంస్కరణలు ఆరంభమయ్యాయి. భూ సంస్కరణల చట్టాలను 1948%--%53 మధ్య కాలంలో దాదాపు అన్ని రాష్ట్రాలు అమలు జరిపాయి. కానీ చట్టంలో లొసుగులు, పాలకుల చిత్తశుద్ధి లోపం, తదితర అనేక కారణాల వల్ల భూ సంస్కరణల అమలులో రాష్ట్రాల మధ్య తీవ్ర అంతరాలు ఏర్పడి అవి విఫలమైనాయి. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన అశాంతి, 1969లో వచ్చిన నక్సల్బరీ ఉద్యమం కారణంగా భూ సంస్కరణల రెండో దశ చట్టాలు 1970లో అమలు జరిపారు. అయితే ఇప్పటి వరకు పంచింది ఈ దేశంలో 65.5 లక్షల ఎకరాలు మాత్రమే.

ప్రస్తుతం రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యక్తులు భూ పంపిణీ కోసం సమరశీల పోరాటాలను పూర్తిగా వదిలేశారు. అయితే ప్రజానీకం మెప్పు పొందటం కోసం గుడిసెల కోసం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం, వేతన పెంపు కోసం, ఆసరా పింఛన్ల కోసం, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నారు. వీటితో బడుగు వర్గాలను మభ్యపెడుతున్నారు. రాజకీయ పార్టీల, వ్యక్తుల, ప్రజాసంఘాల ప్రాబల్యాన్ని పెంచుకోవడం కోసం, లబ్ది పొందటం కోసం, చివరిగా అధికారం కోసం అర్థం పర్థం లేని పోరాటాలు చేస్తున్నారు. ఇది కాదు ఇప్పుడు కావలసింది. భూ పంపిణీ చేస్తూ, గ్రామీణ ఫ్యూడల్ పంపిణీ వ్యవస్థను బద్దలు కొట్టడం.

గ్రామీణ ప్రాంతాల్లో భూమి ఎక్కువ మందికి ప్రధాన జీవనోపాధి వనరు. భూమి యాజమాన్యంలో ఉండే అసమానతలను భూమిని పునః పంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని అందించడానికి భూ సంస్కరణలు అవసరం. వివిధ చట్టాల సంస్కరణల ఆధారంగా 2013 నాటికి 57.3 లక్షల మందికి 65.5 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారు. అయితే మిగులు భూమి విషయంలో 1969 నాటికి పీసీ మహలనోబిస్ 6 కోట్ల 80 లక్షల ఎకరాల మిగులు భూమి ఈ దేశంలో ఉందని అంచనా వేయగా, 2013 నాటికి ప్రభుత్వాలు ప్రకటించిన మిగులు భూమి 92.5 లక్షల ఎకరాలు మాత్రమే. ప్రకటించిన మిగులు భూమిలో కూడా ప్రభుత్వాలు పంచి పెట్టింది కేవలం 64శాతం మాత్రమే. గుజరాత్, బిహార్, కర్ణాటక, కేరళ రాష్ట్రాల వారీగా 55శాతం భూమి, యూపీ, ఎంపీ65శాతం, అస్సాం, మహారాష్ట్ర 75శాతం, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు 80శాతం, హర్యానా, ఢిల్లీ, పాండిచ్చేరి92శాతం భూమిని పంచాయి. అంటే ఎక్కువ రాష్ట్రాలు ప్రకటించిన తక్కువ భూమిలో కూడా తక్కువ పంచి పెట్టాయి. ఒక్క పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు నాయకత్వంలో ఆపరేషన్ బార్గ్ కార్యక్రమం క్రింద 14 లక్షల మంది కౌలుదారులకు 11 లక్షల ఎకరాల భూమిని పంచారు. భూ పంపిణీ చట్టాలలో దేశంలో పంపిణీ చేసిన భూమి మొత్తంలో దాదాపు 20శాతం భూమిని పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వం మాత్రమే పంచింది.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా ఉన్న శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, మీడియా సామాజిక న్యాయ సాధనకు తమ వంతు పాత్రను నిర్వహించాలి. రాజ్యాంగంలోని 11వ షెడ్యూలులో పొందుపరిచిన భూ పంపిణీ చట్టాలను అమలు జరపడానికి ఈ నాలుగు శాఖలు పూనుకుంటే చైనాలో మాదిరిగా 17 రోజులలో భూ సంస్కరణలు ఎందుకు అమలుకావు. దక్షిణ కొరియా లాంటి దేశాల్లో భూ గరిష్ట పరిమితి 7.5 ఎకరాలే ఉన్నది. దీనిని మన ప్రజాప్రతినిధులు ఆలోచించాలి. మన దేశంలో భూ సంస్కరణలు వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం, కోర్టు జోక్యాలు, బ్యూరోక్రసీ ఆటంకాలు, వివిధ రాష్ట్రాలలో వివిధ చట్టాలు, భూమి రికార్డు లేకపోవడం, లబ్దిదారులలో ఉదాసీనత, బినామీ పేర్లతో భూములు ఉండటం అని అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిని ప్రస్తుత ప్రభుత్వాలు ఆలోచించాలి. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాలు నిబద్ధత కలిగి ఉంటే ఏ రైతు వద్ద ఎంత భూమి ఉందో తెలుసుకోవడం సులభం కాదా?



గ్రేటర్ విశాఖ 27వవార్డ ద్వారకానగర్ 6వ లైన్ లో ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రుల్లో భాగంగా శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దన సహాయం చేసిన కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిమంస్ బుక్ డిపో అధినేత, ఆధ్యాత్మికవేత్త హిమమ్స్ ప్రసాద్, వెంకటరెడ్డి (ఎన్), మరియు నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక 29వ వార్డులో వరుసగా రెండవ రోజు జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ సందర్భంగా మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ భారతదేశంలో కనీవినీ ఎరుగని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్రంలో రెండు లక్షల 50 వేల వాలంటరీ వ్యవస్థ ద్వారా 50 వేల మంది సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది,ప్రతి గడపకు వెళ్లి అవసరమైన వారికి మంచి వైద్యం అందంచడమే జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశం అన్నారు.నిపుణులైన డాక్టర్లతో మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామన్నారు. షుగరు, బిపి థైరాయిడ్, కంటి, వైద్య పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు, తదితర ముఖ్యమైన వైద్య పరీక్షలు చేసి మన అందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేవుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో వైద్యానికి రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఆ బాధ్యత జగన్మోహన్ రెడ్డి తీసుకుంటు న్నారన్నారు. కార్పొరేటర్ వురికిటి నారాయణరావు మాట్లాడుతూ వైద్యం అందుకోవాలంటే అధిక మొత్తంలో ఖర్చుల బాధ లేకుండా ఇప్పుడు జగనన్న సురక్షతో ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా ప్రజల కు చేరువ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కార్పొరేటర్ వైద్యం అందించేందుకు పెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

ఆరోగ్యాన్ని సంరక్షించుకునే స్తోమత లేక ఉన్న పేదలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేవుడలా ఆదుకుంటున్నారని కొనియాడారు. తాను చనిపోయినా ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా ఉండాలన్న ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చే విధంగా తాను పనిచేస్తామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో జోనల్ 4 కమిషనర్ శివప్రసాద్ మరియు సచివాలయ అడ్మిన్లు సెక్రటరీలు వాలంటీర్స్ ఆశవర్కర్లు అర్పిలు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక పోలీస్ స్టేషన్ సి.ఐ. డి.రమేష్ ఆదేశాల ప్రకారం భీమిలి పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఎస్.ఐ హరీష్,భరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందు గా పోలీస్ స్టేషన్,బీచ్ లలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం బ్యానర్ లను పెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించాలనీ అన్నారు.1992 లో విధి నిర్వహణ లో తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్న అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అమరవీరులకు నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమకవి సమయం

### 'ధరలు ధరువు'

సరైనదా...? సరికానిదా...?
ధరలు ధరువు బరువనీ...
దినం వారి జీవనలో, కూలివాళ్ళు యెలాగనీ...? "స"
ఏమియా పాలననీ....
సర్కారులు దిగజారుడు తనమనీ...
అడకత్తిరి నొక్కుల్లో, కూలివాళ్ళు జనమనీ...
పుష్టిగ తిండికి నోచుకోలేరనీ... "స"
భాగ్యాలు పుడమిన ఇలాగే మనీ...
సిరిభారతి నేలన యిలాగేలనీ...
పందెంలా పోట్లాటలు పదవులకే...
ఎంతైనా ఖర్చుకి వుందనీ... "స"
దోపిడి వర్గానికి రాజ్యమా...?
బుర్లకొట్టి సంపాదన న్యాయమా...?
ఏమేమి చెపుతారు కాలయాపనా...?
చెప్పినవి యెంతొరకు జరిగెననీ...? "స"
బజారు సంచికి డబ్బేమిన్నా...
ధనమున్న వారికి గొప్ప కాదు, సుమా...
ఒక్కరైన బిడ్డకు - తిండెంతుంది?
తిండిలోన సత్తువే - లేదంటుంది? "స"
ఎన్నెన్నో చూస్తేనే -కడుపు నిండునా...?
కడుపు నిండే రోజులు - ఎప్పుడొచ్చునా...? "స"

... రచయిత
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

అష్టమి సా. 5.25
ఉత్తరాషాఢ సా.5.17 వ.రా. 9.02ల 10.32
ఆదివారం
22-10 -2023

**మేషం** : కోళ్ళ, గొఱ్ఱె, పాడి పరిశ్రమ రంగాలలో వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది. **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు. **మిథునం** : చిట్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బంది లెదుర్కో వలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం. **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదిం పులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి. **కన్య** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ సంతానం విద్య, వివాహ విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరో గ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం. **వృశ్చికం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం. **ధనుస్సు** : మీరంటే అందరికీ గౌరవం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు. **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కాను కలు, శుభాకాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపు నపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం. **కుంభం** :భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది. **మీనం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపార స్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగు మతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

## ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!



శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

## చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూ నీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.

# రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యం : తెదేపా నాయకులు

## అక్రమ కేసులకు భయపడేది లేదు : కొళ్ల అప్పల నాయుడు



రాజాం : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం నాడు సామూహిక రిలే నిరాహారదీక్ష కార్యక్రమం మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ ఆదేశాల మేరకు,చంద్రబాబు అక్రమ స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసుకు నిరసనగా "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమంలో భాగంగా సంతకవిటి మండలం సీనియర్ తెదేపా నాయకులు కొళ్ళ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని 10 లక్షల కోట్లకు పైగా అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని 30 సంవత్సరాల వెనక్కు నెట్టారని సీఎం జగన్ మోహన్ రెడ్డి పై నాయకులు మండిపడ్డారు, ఈ వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం కుంటిపడిందన్నారు,ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను, వల్లూరు గణేష్, గురవాన నారాయణరావు, చెలికాని మహేష్ , బూరాడ సూర్యం, రాజాపుకృష్ణ, వావిలపల్లి శ్రీను, బండారు రామకృష్ణ, సమతం రమణ, గురుగుబల్లి కూర్మారావు, మురళి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్లు కట్టకపోతే రద్దు చేయండి

విజయనగరం : మంజూరైన ఇళ్లు కట్టుకోకపోతే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. అవసరమైతే పట్టాలను కూడా రద్దు చేస్తామని అన్నారు. కొంతమంది లబ్ధిదారులు పునాదులు వేసి వదిలేశారని, పని ఆపేస్తే అది ఏ స్టేజ్‌లో ఉన్నా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రద్దు చేసిన ఇళ్లను అర్హులకు అందజేయాలని సూచించారు. ఎంపిడిఒలు, ఎంఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీలతో శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న ఇళ్ల నిర్మాణం, ప్రాధాన్యతా భవనాలు, జనగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా మండలాల ప్రగతిపై ప్రశ్నించారు. నవంబరు నాటికి మంజూరైన ఇళ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణానికి ముందుకు రాని లబ్దిదారుల ఇళ్లను, ఇళ్ల పట్టాలను కూడా రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీ సెక్రటరీలు ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించి, ప్రతిరోజూ ప్రగతిని నమోదు చేయాలని సూచించారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని అన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల గురించి వలంటీర్లు, ఇతర సిబ్బంది ద్వారా ఇంటింటికీ విస్తత ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతీ సురక్ష శిబిరంలో ఇద్దరు పిహెచ్‌సి డాక్టర్లు, ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేసిన రోగులను పర్యవేక్షించి, వారికి నవంబరు 15 లోగా తదుపరి వైద్య చికిత్సను అందించాలన్నారు. ఆరోగ్య శ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు, తమ పేర్లను యాప్‌లో రిజిష్టర్ చేసుకొనేవిధంగా చూడాలని సూచించారు.

# దళిత సామాజిక వర్గం అభ్యున్నతే వైసిపి లక్ష్యం

*అన్ని రంగాల్లోనూ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగేందుకు కృషి చేయాలి*

*ఎస్సీ సామాజిక భవనం శంకుస్థాపనలో సభాపతి తమ్మినేని సీతారాం*

ఆముదాలవలస,అక్టోబర్ 21 : దళిత సామాజిక వర్గం అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని స్థానిక శాసనసభ్యులు మరియు ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 23 లక్షల నిధులతో మెట్టెక్కివలసలో ఎస్సీ సామాజిక భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభాపతి తమ్మినేని మాట్లాడుతూ వైయస్సార్సీపీలోనే దళిత డిఎన్ఏ ఉందన్నారు. రాజకీయ సాధికారికలో భాగంగా ఒక ప్రణాళిక బద్ధంగా సీఎం వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. దళిత సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఎదగాల్సిన ఆవశ్యకత గుర్తు ఎరిగిన ప్రభుత్వం వైసీపీ దే అన్నారు. ఇటు పార్టీ పరంగాను,అటు ప్రభుత్వ పరంగాను జగన్మోహన్ రెడ్డికి, దళిత సామాజిక వర్గం యావత్తు వెన్నంటిగా నిలుస్తున్నారన్నారు. గతంలో పాలించిన రాజకీయ పార్టీలు దళిత వర్గాల అభివృద్ధి గురించి కేవలం మాటలు మాత్రమే చెప్పాయి తప్ప, వారి అభ్యున్నతి కోసం చేసింది ఏమీ లేదని అన్నారు. మంత్రివర్గ కూర్పు నుంచి అన్నింటిలోనూ జగన్మోహన్ రెడ్డి ఈ వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని సభాపతి గుర్తు చేశారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచానికి సగర్వంగా చాటి చెప్పగలమన్నారు. దళితులను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు నిబద్దతితో చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నాయని అన్నారు. చదువుపరంగా కానీ,ఉపాధిపరంగా కానీ, ఇంగ్లీష్ మీడియం చదువుల పరంగా కానీ అన్ని విధాల దళితుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ విధానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమగ్ర ప్రణాళికలో భాగంగా ఉందన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అనేక హక్కులు పూర్తిస్థాయిలో పొందెందుకు, ఈ వర్గాలకు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. తాము కోరిన వెంటనే బాధ్యతాయుతంగా చొరవ చూపి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు మంజూరు చేయించి,శంకుస్థాపన చేసిన సభాపతి తమినేని సీతారాంకు, దళిత సామాజిక వర్గ నేతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు బోర చిన్నమనాయుడు దుంపల శ్యామలరావు దుంపల చిరంజీవి జె కె వెంక బాబు పోడుకు శ్రీను పొన్నాడ చిన్నారావ్ కూన రామకృష్ణ సాధు చిరంజీవి షాదు కామేశ్వరరావు చిన్నారావు,విజయ్,రవికాంత్ పొన్నాడ రామారావు, సంపత్ రావు రామారావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర పార్టీ విస్తృతస్థాయి సమావేశం లో పాల్గొన్న: మాజీ మంత్రి కోండ్రు



రాజాం : మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించిన "రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశం" లో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పాల్గొన్నారు, అనంతరం లోకేష్ ను కలిసి కోండ్రు సంఘీభావం వ్యక్తం చేశారు,రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఈ సైకో జగన్ మోహన్ రెడ్డి దళితులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులకు తెరలేపారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నంత విధ్వంసం దేశ చరిత్రలో ఎక్కడా లేదని ఎద్దేవా చేశారు,ఈనియంతకు ప్రజలు రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా ప్రజా క్షేత్రంలోకి వస్తారన్నారు. జగన్ ను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కోండ్రు అన్నారు.

# సిఐ గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన టౌన్ సిఐ



సాలూరు విజయ భాను న్యూస్ అక్టోబర్ 21 : సాలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఉన్న అప్పటి స్వర్గీయ సిఐ ముద్దాడ గాంధీకి సాలూరు పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ టి శ్రీనివాసరావు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఆయన గతంలో సాలూరు లో 2021వ సంవత్సరము లో సాలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తూ డ్యూటీలో నక్సల్స్ తూటలకు బలి అయి పోయారు అన్నారు. వారిని స్మరిస్తూ సాలూరు ప్రస్తుత టౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ టి శ్రీని వాసరావు మాట్లాడుతూ ముద్దాడ గాంధీ నీ స్మరించుకుంటూ ఆయనతో పాటు పోలీసు ఉద్యోగం లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ చిరంజీవి మృతి వారిని కొనియాడారు. వీరితోపాటు సాలూరు పట్టణ పోలీసులు, రూరల్ పోలీసులు అందరూ వారిని స్మరించుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడారు.

# చిల్లపేటలో బాబు తో మేము కార్యక్రమం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : చంద్రబాబు అక్రమ అరెస్ట్ కి నిరసనగా శనివారం చిల్లపేట గ్రామంలో 2వ వార్డు కార్పొరేటర్, కౌన్సిల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్నికుమారిలక్ష్మి ఆధ్వర్యంలో బాబు తో మేము" కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను వివరిస్తూ వారి మొబైల్ నుండి మిస్డ్ కాల్స్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు , చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల అప్పలరెడ్డి , సరగడ గోపిరెడ్డి, జీరు సత్యం, చేట్ల రమణ,ఊళ్ళ దుర్గారావు,జగన్నాధ గణేష్ రెడ్డి,చిల్ల రాజు, సరగడ వెంకటేష్, బోర ఎర్రయ్య రెడ్డి, జీరు ప్రవీణ్, జీరు చరణ్, జీరు లోకేష్, , సరగడ సీతా రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరుల సేవలు చిరస్మరణీయం

## కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ విక్రాంత్ పాటిల్




పార్వతీపురం విజయ భాను న్యూస్ అక్టోబరు 21 : సమాజ రక్షణ కొరకు ప్రాణత్యాగం చేసిన పోలీసు అమర వీరుల సేవలు చిరస్మరణీయం అని ప్రతి ఒక్కరు స్మరించు కోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవానికి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ హాజరై నివాళులు అర్పించారు. జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, అడిషనల్ ఎస్.పి. ఒ.దిలీప్ కిరణ్, డి.ఎస్.పి.లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు, పోలీసు సిబ్బంది పోలీసు అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలను ఉంచి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ 1959 అక్టోబరు 21న హిమాలయాల్లోని ఆక్సాయిన్ అనే ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న 10మంది సీఆర్పీఎఫ్ జవానులను శత్రు దేశ సైనికులు హతమార్చారని, అప్పటి నుండి దేశ భద్రతకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు వీరులను స్మరించుకొంటూ ప్రతీ సంవత్సరం అక్టోబరు 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకొంటున్నామన్నారు. శత్రు దేశాల నుండి దేశాన్ని కాపాడే వారు వీర జవానులు అయితే దేశంలో శాంతి భద్రతలను రక్షించే బాధ్యత పోలీసు బలగాలు తీసుకొని దేశానికి విస్తృతమైన సేవలందిస్తున్నాయన్నారు. విధి నిర్వహణలో అనేక మంది పోలీసులు ప్రాణత్యాగం చేసారని, ముంబయి పై తీవ్రవాదులు దాడిచేస్తే వారిని ఎదుర్కొనుటకు ప్రాదమిక రక్షణ భాద్యతలు తీసుకొని అధికారులు, పోలీసులు అమరులయ్యారని, ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల సంఖ్య ప్రతీ ఏడాది పెరుగుతూనే వున్నప్పటికీ, పోలీసులు విధి నిర్వహణలో రాజీలేని పోరాటాలకు జరిపి తీవ్రవాద చర్యలను ఎదిరించడంలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను కీలకమైన పాత్రను పోషిస్తూనే ఉన్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసుశాఖలో ఇప్పటి వరకు శాంతి భద్రతల పరిరక్షణలో ఒకరు, తీవ్రవాద ప్రతీకార దాడులలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసులు నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా, పోలీసుశాఖకు వారు చేసిన సేవలు శ్లాఘనీయని, వారి కుటుంబాలను గౌరవించు వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నాదని తెలిపారు.

పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తూ విధినిర్వహణలో అమరులైన స్వర్గీయ ముద్దాడ గాంధి సతీమణి మనోరంజని మరియు వారి కుటుంబ సభ్యులను, కురుపాం పోలీసు స్టేషనులో కానిస్టేబుల్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో అమరులైన స్వర్గయ బి.శ్రీరాములు సతీమణి ప్రమీల మరియు వారి కుటుంబ సభ్యులను గౌరవించి, వారు సమాజానికి చేసిన త్యాగాలను స్మరించుకొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. పి.వి.ఆర్.కె. కుమార్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరించారు.

# మరోసారి కడుబండిని గెలిపించండి

జామి : 'వచ్చే ఎన్నికల్లో మరోసారి కడుబండిని గెలిపించండి. పార్టీ అదేశాలు శిరసావహించండి' అని వైసిపి ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వైవి సుబ్బారెడ్డి అన్నారు. ఈనెల 26నుంచి తలపెట్టిన సామాజిక సాధికారిత బస్సుయాత్రను విజయవంతం చేసేందుకు వైసిపి విస్తృత సమావేశం శనివారం లక్కవరపుకోటలో జరిగింది. ముఖ్యఅతిథులుగా వైవి సుబ్బారెడ్డితో పాటు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్య నారాయణ,పార్టీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో మమేకమై నిత్యం పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేయడంలో ఎమ్మెల్యే కడుబండి చేసిన కృషిని అభినందించారు. రానున్న మూడునెలల్లో పార్టీ నిర్వహించనున్న కార్యక్రమాలను వివరించారు. వాటిలో ప్రధానంగా ' వై ఎపి నీడ్స్ జగన్, సాధికార బస్సు యాత్రలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ, అందరికీ అందుబాటులో ఉన్న కడుబండి శ్రీనివాసరావును రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని పార్టీ శ్రేణులకు చెప్పారు. ఆయన చేసిన కృషిని గుర్తించి ఆయనకే పార్టీ టిక్కెట్ కేటాయించిందని తెలిపారు.

# వేడుకగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజాం (విజయభాను న్యూస్) : వంగర మండలం కొప్పర జడ్పీ ఉన్నత పాఠశాలలో 1990 నుండి 1995 వరకు( 6 నుంచి 10 తరగతి వరకు) చదివిన విద్యార్థులంతా 28 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. శనివారం రాజాం పట్టణంలోని శ్రీ వెంకట సూర్య దుర్గ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ హెచ్ఎంలు జి. సత్యనారాయణ నాయుడు, మాచర్ల హరి నారాయణ, అప్పటి ఉపాధ్యాయులు మర్రాపు అప్పలస్వామి, గుంటముక్కల శ్రీరామమూర్తి, సత్తారు ఆనందరావు కె. విజయలక్ష్మి, రౌతు కృష్ణం నాయుడు, మార్కండేయులు లను పూర్ణ విద్యార్థులంతా ఘనంగా సన్మానం చేశారు. మంచి సమాజాన్ని నిర్మించడంలో, ప్రతి ఒక్కరిని మంచి పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే అని పలువురు విద్యార్థులు గురువుల సేవలను కొనియాడారు. అంతకుముందు 28 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులంతా సంతోషంగా, ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఒకరిని ఒకరు చూసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్నేహ భావాలను పెంపొందించుకుంటూ... మానవ సంబంధాలు మరింత మెరుగుపరిచేందుకు సమిష్టిగా కృషి చేద్దామని వెల్లడించారు. విద్యాభివృద్ధికి మనమంతా ప్రోత్సాహం చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

# మాతృభూమి శ్రేయస్సు కోసం పనిచేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులే

*– ఘనంగాఅమరవీరుల సంస్మరణ దినోత్సవం – శాసన సభాపతి తమ్మినేని సీతారాం*

శ్రీకాకుళం, అక్టోబర్ 21:- ప్రజల కోసం పోరాడుతూ అమరవీరులైన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత, మాతృభూమి శ్రేయస్సు పనిచేసిన నిస్వార్థ శ్రామికులు పోలీసులు అని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో శాసన సభాపతి తమ్మినేని సీతారాం, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎస్పీ రాధికతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఈ రోజు జరుపుకుంటున్న పోలీసు అమరవీరుల దినోత్సవంగా ద్వారా మన చాలా తెలుసుకోవలసినది ఉంది అన్నారు. వివిధ రకాల నేరాలు పెరిగిపోతున్నాయి అన్నారు. నేరాలు నివారణకు స్వీయ నియంత్రణ చాల అవసరం ఉందని అన్నారు. మనం దేశంలో జరుగుతున్న ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్, కరోనా కష్ట కాలంలో వారు అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. పోలీసు లేకపోతే సంఘం లేదు, పోలీసుల విధినిర్వహణ వలన సమాజ మనుగడ సులభతరం అవుతుంది అన్నారు. సమాజ రక్షణ, భద్రత కోసం పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అమరవీరుల కుటుంభాలకు శాసన సభాపతిగా ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. నేరం ఏ స్థాయి లో ఉన్న, నేరం చేసే వ్యక్తి ఏ స్థాయి లో ఉన్న వారిపై చర్యలు చేపట్టాలని అందులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ముందంజలో ఉన్నారని కొనియాడారు. ప్రస్తుత చట్టాల్లో చాల మార్పులు వచ్చాయి అని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు పోలీసు యంత్రాగానికి సహకరించాలన్నారు.

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతర పోరాటం చేస్తున్న పోలీసు సేవలు అభినందనీయమన్నారు. దేశ చరిత్రలో పోలీసు సంస్మరణ దినం విశిష్ట దినంగా భావిస్తున్నామన్నారు. ఆపద సమయంలో వెనకడుగు వేయకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నవారు ఒక్క సైనికులు పోలీసులే అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవంగా సందర్భంగా దేశంకోసం, రాష్ట్రం కోసం, ప్రజలకోసం ప్రాణలర్పించిన వారికి నివాళులర్పించారు. పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు, వారు చేసిన త్యాగాలు ఎవ్వరూ ఎప్పటికీ మర్చిపోలినివన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తరుపున మీకు ఏటువంటి సహాయం కావాలన్న ఎల్లప్పుడూ అండగా ఉండడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసులు ప్రకృతి వైపరీత్యాలు, ఉత్సవాలు, కోవిడ్ కట్టడి, శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, మావో ప్రభావిత ప్రాంతాల్లో అందించిన సేవలు మరువలేనివని చెప్పారు. ఇలాంటి సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని గుర్తు చేశారు.

# ముఖం మీద సన్నని వెంట్రుకలను తొలగించే ఎగ్ వైట్



చర్మ సంరక్షణ కోసం ఇంట్లో తీసుకొనే జాగ్రత్తలతో చాలా ప్రయోజనాలున్నాయి. సాధారణంగా తీసుకొనే ఆహార పానీయాలు ఆరోగ్యంగా ఉండేందుకు, చర్మ సంరక్షణకు సహకరిస్తుంది. ముఖంలో మొటిమలు రాకుండా కాపాడుతుంది. అయితే చర్మ సంరక్షణకు ఒక్క ఆహార పానీయాలతోటే సరిపోదు. ఆహార పానీయాలతోపాటు మరి కొన్ని ఇంటి చిట్కాలను కూడా పాటించినట్లైతే చర్మాన్ని మరింత మెరుగుపరచుకొని ఎప్పుడూ ఫ్రెష్‌గా కనపడ వచ్చు. అలాగే ముఖచర్మం కాంతివంతంగా కనబడే సమ యంలో ఏదో ఒక చిన్న లోపం తెలుస్తూనే ఉంటుంది. మొటిమలు లేకపోయినా దానికి సంబంధించిన నల్లమచ్చలు, ముఖ చర్మం నల్లగా ఉండటం, లేదా ముఖం తెల్లగా ఉన్నా ముఖం మీద సన్నని వెంట్రుకలు కనిపిస్తూ అంద విహీనంగా కనబడుతుంటాయి. మరి ఈ చిన్న చిన్న లోపాలను ఎలా సరిదిద్దుకోవాలో ముఖాన్ని ఎలా సున్నితంగా ఉండేట్లు చేయాలో చూద్దాం.

ముఖం సున్నితంగా.. కాంతివంతంగా, చర్మాన్ని బిగు తుగా ఉంచేందుకు గుడ్డు బాగా పనిచేస్తుంది. ఒక్కసారి గుడ్డును చర్మ సంరక్షణలో ఉపయోగించి, ఫలితమేంటో చూడండి. మరి గుడ్డును ఏవిధంగా ఉపయోగించాలో చూద్దాం. గుడ్డు తెల్లని సొనలో న్యూట్రియట్స్ అధికంగా కలిగి ఉండడంవల్ల చర్మం మెరుస్తుండేలా చేస్తుంది. గుడ్డుతో ఫేస్ ప్యాక్ ఎలా?

ఒక మిక్సింగ్ బౌల్ తీసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన ఒక చెంచా, ఆలివ్ ఆయిల్ ఒక చెంచా, నిమ్మ రసం ఒక చెంచా వేసి బాగా మిక్స్‌చేసి ముఖానికి, గడ్డం క్రింద, మొత్తం మెడ మీద అప్లై చేయాలి. అరగంట పాటు అలాగే వదిలేస్తే చర్మం బిగుసుకుంటుంది. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. అంతే చర్మం తాజాగా ఉండటమే కాక, బిగుతుగా ఫ్రెష్‌గా కనబడు తుంది. ఈ ఫేస్ ప్యాక్ సాధారణ చర్మతత్వం కలవారి నుండి పొడి చర్మం వారికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. గుడ్డు సొనతో మరో అద్భుతమైన మార్పును తీసుకొచ్చే స్వభావం కలిగి ఉంది. అందమైన ముఖంలో చెవుల దగ్గర, చెంపలమీద, చిన్న గడ్డం మీద కంటికి కనిపించి, కనిపించని వెంట్రుకలు ఉంటాయి. అటువంటి వాటిని పూర్తిగా తొలగిస్తుంది. అందుకోసం ఒక మిక్సింగ్ బౌల్‌లో గుడ్డులోని తెల్లని సొన తీసుకొని, ఒక చెంచా పంచదార, అర చెంచా మొక్కజొన్న పిండి కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖంలో ఎక్కడెక్కడ సన్న వెంట్రుకలు ఉన్నాయో ఆ ప్రదేశంలో అప్లై చేసి అరగంట తర్వాత స్క్రబ్ చేసి తొలగించి ముఖాన్ని శుభ్రపరచుకుంటే అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. దాంతో పాటు ముఖం సున్నితంగా, మృదువుగా కనిపిస్తుంది. ముఖం ప్రకాశవంతంగా కనబడేం దుకు ఇది ఒక ఎవర్ గ్రీన్ బ్యూటీ టిప్. దీన్ని పిల్లలు, పెద్దలు, టీనేజ్ అమ్మాయిలు అందరూ ఉపయోగించవచ్చు.




# పేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ ఆహారాలు తినడం తప్పనిసరి



**పెద్ద** ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు ప్రవించబడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయనట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారీన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయాలన్నా.. మలబద్ధకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడుతాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్ధకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...



**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శుభ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి.

**తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహాయపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది.

**నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది.

అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్త్రుతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్‌ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది.

**అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

# పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు

**పొట్ట** ఉదరం మసాజ్ ను పురాతన కాలం నుండి అనుసరిస్తున్నారు. ఇలా పొట్ట ఉదరంలో మాసజ్ చేయడం వల్ల మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది మరియు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. మరియు ఇది నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది, ఒత్తిడి తగ్గిస్తుంది మరియు డైజెస్టివ్ ట్రాక్ జీవక్రియను మెరుగుపరుస్తురిది. బెల్లీ మసాజ్ వల్ల హార్డ్ వర్క్ చేయాల్సిన అవసరం ఉండదు. బెల్లీ మసాజ్ ను మీరు రెగ్యులర్ గా ప్రతి రోజూ చాలా సులభంగా మానసికంగా మరియు శారీరకంగా చేసుకోవచ్చు. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు పొట్ట ఉదరం మసాజ్ చేసుకోవడానికి ముందుగా వెల్లకిలా క్రింద మ్యాట్ మీద లేదా బెడ్ మీద పడుకోవాలి. తర్వాత పొట్ట ఉదరం భాగంలో దుస్తులు తొలగించడం వల్ల చేత్తో సున్నితమైన మసాజ్ చేసుకోవచ్చు.

ఇప్పుడు రెండు చేతులను మర్దన చేయాలి. 30 సెకండ్లు మర్దన చేయడం వల్ల చేతుల్లో వేడి పుడుతుంది. ఇప్పుడు, చేతి వేళ్ళను నావల్(బొడ్డు)మీద ఉంచి సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. సర్క్యులర్ మోషన్ లో మర్దన చేయడం లేదా సున్నితంగా నావల్ చుట్టూ మసాజ్ చేయాలి. బాడీ మసాజ్ కు ఉపయోగించే 10 బెస్ట్ ఆయిల్స్ మూడు నిముషాల్లో 30 నుండి 40 సార్లు సర్క్యులర్ మోషన్ లో మర్దన చేయడం వల్ల మీరు గోరువెచ్చగా మరియు విశ్రాంతి పొందుతారు మరియు మనస్సు మీద ఏకాగ్రత పెరుగుతుంది. అంతే మీ అబ్డామినల్ మసాజ్ పూర్తి అయ్యింది. ఇలా 3 నిముషాల అబ్డామినల్ మసాజ్ ఒక వారం పాటు చేస్తుంటే చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు. మరి ఆ ప్రయోజనాలేంటో ఈ క్రింది లిస్ట్ ద్వారా తెలుసుకుందాం...

**వెయిట్ లాస్:** పొట్ట ఉదరం మసాజ్ చేయడం వల్ల కేవలం పొట్టఆరోగ్యానికి మాత్రమే కాదు, ఆరోగ్యం మొత్తం మీద మంచి ఫలితాన్ని సూచిస్తుంది. మెటబాలిక్ రేట్ పెరగడం మరియు మంచి జీర్ణక్రియ వేగవంతం అవ్వడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు . ఎవరైతే బరువు తగ్గించుకొనే క్రమంలో బాధపడుతు న్నారో.. వారికి ఇది ఒక ఎఫెక్టివ్ వెయిట్ లాస్ చిట్కా.

**పొట్ట ఉబ్బరం తగ్గిస్తుంది:** అజీర్ణం వల్ల పొట్ట ఉబ్బరం మరియు పొట్టలో గ్యాస్ ఏర్పడటం జరుగు తుంది.

ఈ ప్రాసెస్ లో అబ్డామినల్ మసాజ్ చాలా చక్కగా సహాయపడుతుంది. సరిగా జీర్ణం అవ్వడం వల్ల పొట్టలో గ్యాస్ చేరదు. మీ పొట్టలో గ్యాస్ చేరకుండా నివారిస్తుంది.

**ఉదరంలో నొప్పి:** పొట్ట ఉదరంలో మసాజ్ చేసు కోవడం వల్ల రక్తప్రసరణ బాగా జరిగి అన్ని రకాల పొట్ట సమస్యలను నివారిస్తుంది. మరియు ఇది పొట్ట ఉదరంలో నొప్పిని కూడా నివారిస్తుంది.

**గ్యాస్ట్రో ఇన్టెస్టినల్ హెల్త్:** రెగ్యులర్ గా టమ్మీ మాసజ్ చేయడం వల్ల గ్యాస్ట్రో ఇన్టెస్టినల్ హెల్త్ ను దీర్ఘంకాలంలో కాపాడుకోవచ్చు. దీర్ఘకాలంలో మలబద్ధకం మరియు కడుపు ఉబ్బరం సమస్యలుం డవు. మీ అబ్డామినల్ పెయిన్ ఉండదు.అబ్డామినల్ మసాజ్ వల్ల రక్తప్రసరణ జరుగుతుంది. మరియు ఆహారం పూర్తిగా జీర్ణం అయ్యేందుకు సహాయపడు తుంది.

**ఒత్తిడి మరియు ఆందోళన తగ్గిస్తుంది:** పొట్ట ఉదరంలో మసాజ్ చేయడం వల్ల పొట్ట ఉదరం ఆరో గ్యంగా ఉండుటకు సహాయపడుతుంది. మీ మనస్సు ను ప్రశాతం పరుస్తుంది.

మరియు విశ్రాంతి కలిగి స్తుంది. ఇది మానసికంగా విశ్రాంతి కలిగిస్తుంది. మరి యు ఒత్తిడి తగ్గిస్తుంది.

**స్లిమ్ గా మారవచ్చు:** పొట్ట ఉదరంలో మసాజ్ చేసుకోవడం వల్ల పొట్ట ఉదరంలో మరియు నడుము వద్ద కొవ్వును కరిగించుకోవచ్చు. మీకు కావల్సిన శరీర ఆకారంను పొందవచ్చు. పొట్ట ఉదరంలో మసాజ్ చేయడం వల్ల టమ్మీని ట్రైట్ చేస్తుంది మరియు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**అబ్డామినల్ మసాజ్ ను ఎప్పుడు చేయకూడదు:** ప్రెగ్నెన్సీ, గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్స్, పునరుత్పత్తి అవయ వాల వాపు లేదా సమస్యలు, మరియు అల్సర్ మరి యు ఇంటర్నల్ బ్లీడింగ్ ఉన్నప్పుడు ఈ మసాజ్ ను చేయకూడదు.


**రుతుస్రావ లక్షణాలను మెరుగుపరుస్తుంది:** పొట్ట ఉదరంలో లవంగాలు, ల్యావెండర్, మరియు దాల్చిన చెక్క నూనెతో మసాజ్ చేయడం వల్ల, మెనుస్ట్రువల్ క్రాంప్స్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎవరైతే రుతుస్రావ సమయంలో ఉదరపొట్ట సమస్యలతో బాధపడుతుంటారో వారికి ఇది మసాజ్ చాలా ఎఫెక్టిగా పనిచేస్తుంది.

# వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

**అ**మ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మ మ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా.

మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

# 30 సంవత్సరాలు దాటిన పురుషులు... ఖచ్చితంగా చేయాల్సిన పనులు



**ఒక** మనిషి 18-20 సంవత్సరాల మధ్య చాలా బలంగా, శక్తివంతంగా ఉంటాడని అనేక సర్వేలు చెప్తున్నాయి! ఆ తరువాత, చురుకైన జీవనశైలి లేకపోతే క్రమంగా అతను తన బలాన్ని, గట్టి పటిమను కోల్పోతాడు. అందువల్ల, పురుషులు ఎల్లపుడూ ఆరోగ్య చిట్కాలను వ్యయమ చిట్కాలతో ప్రారంభించాలి. వయసు పెరగడం వాళ్ళ కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. బ్లెడ్ ప్రేసర్, మధుమేహం, ఊబకాయం సమస్యలు, పడకగది వైఫల్యాలు, నపుంసకత్వం, ఒత్తిడి వంటి రుగ్మతలు.

**30ఏళ్ళ తర్వాత మగవారు చేయకూడని 9 ఖచ్చితమైన పనులు** అవును, పురుషుల ఆరోగ్య చిట్కాలు సాధారణంగా వ్యాయామం మీద ఆధారపడి ఉన్నాయి, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా యువత నుండి ఇవి విస్తరించి వస్తూ ఉన్నాయి కాబట్టి వాటిమీద నమ్మకం. కొలెస్ట్రాల్‌ను తగ్గించు కోవడానికి సహజమార్గాలు... ఆరోగ్యవం తమైన జీవితం కోసం, మంచి ఆహారం, సరైన వ్యాయామం అవసరం. పురుషులు 30 సంవత్సరాలు దాటిన తరువాత వారి సహజ టేస్టోస్టేరాన్ స్థాయిలను కోల్పోతారని గుర్తుం చుకోండి.

**పరీక్షించుకోండి** రక్తపోటు తక్కువగా ఉండేట్టు ప్రయత్నించండి. మీకు బ్లెడ్ ప్రేసర్ సాధారణంగా ఉన్నప్పటికీ, అది పెరగకుండా, ఆరోగ్యంగా ఉండడానికి మీ వైద్యుడిని సలహాలు అడగండి.

**కొద్దిగా ఫైబర్ ని తీసుకోండి** మీ ఉదయపు అల్పాహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండే ధాన్యాలు లేదా పచ్చి కూరగాయలు ఉండేట్లు చూసుకోండి. ఈ ఆహారం అనేక ఆరోగ్య సమస్యలను నిర్మూలిస్తుంది.

**మీ వెన్నుపూస మీద శ్రద్ధ పెట్టండి** ఊబకాయం ఉన్నవాళ్ళకు మాత్రమే వెన్నునొప్పి వస్తుందని అనుకోకండి. ఇది ఎవరికైనా, ఏ సమయంలోనైనా రావచ్చు. వెన్నునొప్పితో మీ జీవితాన్ని నరకం చేసుకోవద్దు, దాన్ని బలంగా ఉంచుకోండి.

**శృంగారాన్ని ఆస్వాదించండి** ప్రేమ, శృంగారం లేని జీవితం నెమ్మదిగా ఒత్తిడికి దారితీస్తుంది. ప్రేమతో కూడిన జీవితం గొప్పదని నిర్ధారిం చుకోండి.

**బరువు పై దృష్టి ఉంచండి** మీరు 30 సంవత్సరాల వయసు దాటినపుడు, మీ జీవక్రియలో కొద్దిగా వేగం తగ్గుతుంది. దీనివల్ల మీరు రోజు కంటే కొంచెం తక్కువ తిన్నప్పటికీ బరువు పెరుగుతారు.

**క్యాలరీలు కరగడానికి మార్గాలను వెతకండి** మెట్లు ఎక్కడం. పనిమీద కృషిచేయండి. ఒక కొత్త పంథాలో క్యాలరీలను కరిగించడానికి ఇలాంటి అనేక మార్గాలను ఆలోచించండి. ఇది మీరు బరువు పెరగకుండా కాపాడుతుంది.

**మీ ఇష్టాలను వదిలేయండి** పొగత్రాగడం, మద్యం సేవించడం మీకు అపారమైన ఆనందాన్ని కలిగించినప్పటికీ 30 సంవత్సరాల వయసు దాటిన తరువాత మీ ఆరోగ్యం కోసం వాటిని మానేయడం మంచిది.

**మీ గుండెను రక్షించుకోండి** చురుకైన జీవితం, కొవ్వులేని ఆహారం తీసుకోవడం ప్రధానాంశాలు. గుండె ఆరోగ్యంగా ఉండడానికి ఇలాంటి నియమాలను పాటించండి.



## మహాస్వామి వారి ఆశీస్సులు అందుకున్న మంత్రి రజని



పెందుర్తి (విజయభాను న్యూస్) : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని శనివారం సాయంత్రం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన రాజశ్యామల అమ్మవారి అలంకరణకు పూజలు చేసారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. రాజశ్యామల అమ్మవారి సన్నిధిలో పూజలందుకున్న చీరను పీఠాధిపతులు మంత్రి రజనికి అందజేసారు

# మహాలక్ష్మి అవతారంలో రాజశ్యామల అమ్మవారు

### - పీఠం ప్రాంగణంలో శాస్త్రోక్తంగా బాలపూజ
### - పీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నా కలెక్టరు, కమిషనర్



పెందుర్తి(విజయభాను న్యూస్): విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహెూత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారు శనివారం మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. శంఖు చక్రాలను చేతపట్టి భక్తులకు ఐశ్వర్యాన్ని అనుగ్రహిస్తున్నట్లు తీర్చిదిద్దిన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు అమ్మవారి అలంకరణకు హారతులిచ్చి పూజలు చేసారు. లోక కళ్యాణార్ధం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు చేపట్టిన రాజశ్యామల యాగం ఏడవ రోజు కూడా కొనసాగింది. మరోపక్క రాజశ్యామల ఆలయంలో శ్రీచక్రానికి పండితులు నవావరణార్చన నిర్వహించారు. భక్తులకు భోగభాగ్యాలు సిద్ధించాలని ఆకాంక్షిస్తూ శ్రీమత్ దేవీ భాగవతాన్ని పారాయణ చేసారు. రాజశ్యామలా సమేత చంద్రమౌళీశ్వరులకు స్వాత్మానందేంద్ర స్వామి చేతులమీదుగా సాగిన దేవతార్చన భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. డాక్టర్ ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి రామాయణంపై ప్రవచనం చేస్తూ వాలి వధ గురించి వివరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశాఖ శ్రీ శారదాపీఠంలో నిర్వహిస్తున్న కుంకుమార్చనకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై రాజశ్యామల యంత్రాలకు పూజలు చేసారు. సాంస్కృతిక ఆరాధనలో భాగంగా విశాఖకు చెందిన త్రివేణి నృత్య నికేతన్ నిర్వాహకురాలు హారిక ఆధ్వర్యంలో అమ్మవారిని స్తుతిస్తూ నృత్య ప్రదర్శన చేసారు.

**శాస్త్రోక్తంగా బాలపూజ....**

సంప్రదాయాన్ని అనుసరించి పీఠ ప్రాంగణంలో బాల పూజ నిర్వహించారు. పసిపిల్లల పాదాలకు పసుపు పారాయణతో ఈ పూజ చేసారు. శ్రీసూక్త ప్రదానంగా బాల పూజ జరిగింది. పోణంగి లక్ష్మీ సేవ్య సంహిత, వడ్డాది లక్ష్మీ భార్గవి ఇందులో పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ప్రసన్నం చేసుకోవడానికి బాల పూజ నిర్వహించే సంప్రదాయం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పూజలో పాల్గొన్న పిల్లలతో స్వరూపానందేంద్ర స్వామి అక్షరాలు దిద్దించారు



**పీఠాన్ని సందర్శించిన కలెక్టరు, కమిషనర్....**

విశాఖ జిల్లా కలెక్టరు మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పీఠాన్ని సందర్శించి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. రాజశ్యామల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసారు. వారిని స్వరూపానందేంద్ర స్వామి పీఠం శాలువాతో సత్కరించారు. సింహాచలం ఈఓ శ్రీనివాసమూర్తి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తదితరులు శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరయ్యారు.









## అంబేద్కర్ ఐడియాలజీ ఇన్ ద డిజిటల్ ఎరా పుస్తకావిష్కరణ

### -డిజిటల్ యుగంలో అంబేద్కర్ ఆలోచనల అనుసంధానం




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ రచించిన 'అంబేద్కర్ ఐడియాలజీ ఇన్ ది డిజిటల్ ఎరా' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, ఏయూ పూర్వ పాలక మండలి సభ్యులు యేసుపాదం, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీలు సంయుక్తంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి సాంకేతికతకు అనుసంధానంగా సామాజిక సమస్యలకు ఏ విధంగా పరిష్కారాలను చూపుతున్నాయి అనే అంశాలను ఈ పుస్తకంలో రచయిత అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ వివరించారు. మెత్తం పుస్తకాన్ని 20 చాప్టర్స్‌గా తీర్చిదిద్దామని, అంబేద్కర్ ఆలోచనలు, నేటి సాంకేతిక యుగంలో అంబేద్కర్ ప్రాధాన్యత, అంబేద్కర్ దృక్కోణంలో డిజిటల్ ఎరాలో సామాజిక న్యాయం, సమానత్వం, ఏక్సస్ టు ఇన్ఫర్మేషన్ అండ్ నాలెడ్జ్ ఇన్ ద డిజిటల్ ఏజ్-అంబేద్కర్ విజన్, డిజిటల్ ఏక్టివిజం అండ్ సోషల్ మూమెంట్స్- లెసన్స్ ఫ్రం అంబేద్కరైట్ మూమెంట్, సామాజిక మార్పుకు సోషల్ మీడియా దోహదపడుతున్న విధానం, డిజిటల్ ప్రైవసీ, డేటా ప్రొటక్షన్ అండ్ ఇట్స్ ఇంప్లికేషన్స్ ఫర్ మార్జినలైజ్డ్ గ్రూప్స్, ఏఐ అండ్ అల్గారిథమ్స్-ఇంప్లికేషన్స్ ఫర్ సోషల్ జస్టిస్, డిజిటల్ లిటరసీ అండ్ ఎడ్యుకేషన్-ఎంపవరింగ్ ద మార్జినలైజ్డ్ తదితర అంశాలను వివరించారు. పుస్తకంలో 20 చాప్టర్స్‌ను ఒక మూక్స్ కోర్సుగా తీసుకువచ్చే ఆలోచన ఉందని రచయిత ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తెలిపారు. ప్రస్తుతం పుస్తకాన్ని అమెజాన్ కిండిల్‌లో అందరికీ అందుబాటులో ఉంచామన్నారు. ఏయూ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాన్ని డిజిటల్ మాధ్యమంలో అందుబాటులో ఉంచుతామన్నారు. త్వరలో పుస్తకానికి ద్వితీయ సంచికను తీసుకురావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీన్‌లు ఆచార్య కె.బసవయ్య, జి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రస్తుత తరానికి చేరువ చేసే విధంగా వర్తమాన అంశాలపై పుస్తకాన్ని రచించిన ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌ని అతిధులు అభినందించారు.

**రిజిస్ట్రార్‌ను అభినందించిన జూపూడి ప్రభాకర్....**

రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ అభినందించారు. కార్యాలయంలో కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలి

### - వైవీ సుబ్బారెడ్డి కి మత్స్యకారులు వినతి



విశాఖపట్నం(విజయభాను న్యూస్):ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం జిల్లా తీర ప్రాంత గ్రామాలలో తరతరాల నుంచి నివసిస్తున్న మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలని వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి ఆయన నివాసంలో శనివారం మత్స్యకారులు విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సముద్రంపై చేపల వేట చేసుకుంటూ జీవిస్తున్న మత్స్యకారులు 90% నిరక్షరాస్యులు, రాజకీయంగా, విద్యాపరంగా సంఘం లో చాలా వెనుకబడి ఉన్నారని, స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరములు కావస్తున్న వీళ్ళ జీవన పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. సమాజానికి దూరంగా తీర ప్రాంతాలలో జీవిస్తున్నందున, ఆధునిక సమాజంలో వస్తున్న అభివృద్ధికి, మార్పుకి అనుగుణంగా వీరు అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు.ఆంధ్రరాష్టంలో వైసిపి పరిపాలనలో మత్స్యకారులు నివసిస్తున్న జిల్లాలలో మత్స్యకారులకి, కమ్యూనిటీ హాల్స్ నిర్మించుకొనుటకు ప్రభుత్వం ప్రతి జిల్లాలలో స్థలం మంజూరు చెయ్యటం జరిగిందని. కాని విశాఖపట్నం జిల్లాలో, ముఖ్యంగా నగర పరిధిలో ఎటువంటి స్థలం నేటివరకు మంజూరు చెయ్యలేదని తెలియజేశారు. బీసీ కులస్తులకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించుకునేందుకు స్థలం మంజూరు చెయ్యడం చాలా సంతోషమని, అలాగే మత్స్యకారులకు కూడా 1000 చదరపు గజాల స్థలం మంజూరు చేసినట్లయితే, వాళ్ళు సామాజిక వర్గ సమావేశాలు పెట్టుకునేందుకు, విద్యార్థులకు చదువుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

మత్స్యకారుల జీవన స్థితిగతులని పరిగణలోకి తీసుకొని సుమారు 1000 చదరపు గజాల నివేశన స్థలం కమ్యూనిటీ హాల్ కట్టుకొనేందుకు ప్రభుత్వానికి వారికి సిఫార్స్ చేసి, సత్వరమే మంజూరు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మత్స కార నాయుకులు కుక్కల నాగరాజు, కొమర అప్పలరాజు, భాస్కర్,దేశియ్యా తదితరులు పాల్గొన్నారు


Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com